# గాంధీ మార్గం అనుసరణీయం

మధిర, పాలేరు నియోజకవర్గాల వ్యాప్తంగా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, వివిధ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. ముందుగా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అహింసా మార్గం ద్వారానే దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చేందుకు గాంధీ చేసిన పోరాటం భారతజాతి ఎప్పటికీ మరచిపోదన్నారు. గాంధీ పోరాట స్ఫూర్తి నేటి యవతకు ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. గాంధేయ మార్గంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం జరుగుతున్నదని కొనియాడారు. – నెట్‌వర్క్


బోనకల్ : శాంతినిలయంలో పండ్లు పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ


మధిర మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం


ముదిగొండ : చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎంపీపీ తదితరులు


నేలకొండపల్లి : బీఆర్ఎస్ కార్యాలయంలో..


కూసుమంచి రూరల్: జక్కేపల్లి ఎస్సీకాలనీ పంచాయతీలో


చింతకాని మండలం అనంతసాగర్‌లో నివాళి అర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


తిరుమలాయపాలెం : మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళి


ఖమ్మం రూరల్ : గాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీపీ బెల్లం ఉమ, అధికారులు

# ప్రజలకు సేవ చేయడమే నా ప్రథమ కర్తవ్యం

**ఎం వెంకటాయపాలెం మండల కేంద్రంగా తీర్చిదిద్దుతా**

**పద్మశాలీల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి**

ఖమ్మం రూరల్, అక్టోబర్ 2: నా చివరి శ్వాస వరకు ప్రజలకు సేవ చేయడమే ప్రధాన కర్తవ్యంగా పెట్టుకున్నా.. అని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని యం వెంకటాయపాలెం గ్రామంలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు పద్మశాలీలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పాలేరు ప్రాంతం సుభిక్షంగా ఉండాలన్నదే తన అభిమతమని, గడిచిన నాలుగేండ్లుగా ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. తద్వార ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందజేశామన్నారు. ఎం వెంకటయపాలెం మండల కేంద్రం గా తప్పకుండా అవుతుందన్నారు. కొద్ది రోజుల్లోనే గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటన వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంగా తయారు చేయడంతోపాటు మోడల్ మండలంగా సైతం రూపుదిద్దుతామని అన్నారు. అనంతరం పద్మశాలీల కులస్థుల కోరిక మేరకు దేవాలయం నిర్మాణానికి తన వంతుగా విరాళం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, సర్పంచ్ మందటి సంధ్యారాణి, గ్రామపెద్ద, రైతు సంఘం నాయకుడు గుర్రం అచ్చయ్య, గ్రామ బీఆర్ఎస్ నాయకులు రామగిరి వెంకన్నతోపాటు పద్మశాలి కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

# పేదలకు భరోసా సీఎంఆర్ఎఫ్

తిరుమలాయపాలెం, అక్టోబర్ 2: సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు భరోసా ఇస్తున్నదని, పేద ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుందని తిరుమలాయపాలెం సొసైటీ వైస్‌చైర్మన్ చామకూరి రాజు అన్నారు. మండలంలోని పిండిప్రోలులో ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో లబ్ధిదారుడు పగిడిపల్లి అశోక్‌కు సీఎంఆర్ఎఫ్ రూ.38,500ల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పరికపల్లి చంద్రశేఖర్, నాయకులు పసలాది ముత్తయ్య, గొలుసు మల్సూరు, పిడతల రవీందర్, కిన్నెర రమేశ్, గోకినపల్లి ఉపేందర్, వెంకన్న, కాశయ్య, చామకూరి శరత్, రాయల జనార్దన్ పాల్గొన్నారు.


లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

# కరుణమ్మకు నివాళి


నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చింతకాని, అక్టోబర్ 2: జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు తల్లి కరుణమ్మ(65) పార్థీవ దేహానికి బీఆర్ఎస్ మండల నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు, ప్రజాప్రతినిధులు గురజాల హనుమంతరావు, పెంట్యాల పుల్లయ్య, పర్చగాని తిరుపతికిశోర్, కోపూరి పూర్ణయ్య, తుడుం రాజేశ్, వంకాయలపాటి వెంకటలచ్చయ్య, సత్యనారాయణ, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీను, బొడ్డు వెంకట్రామారావు, శేషగిరి, అప్పారావు, పోల్నీడు కొండలు, సిలివేరు సైదులు, రమేశ్, వేముల నర్సయ్య, బండి తిరపయ్య, సైదేశ్వరరావు ఉన్నారు.

# విస్తృతంగా సీసీ రోడ్ల నిర్మాణాలు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 2: ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కృషితో మండలంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న తెలిపారు. మండలంలోని జల్లేపల్లిలో ఆదివారం ఆయన ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాషబోయిన శైలజ, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.


సీసీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న బాషబోయిన వీరన్న

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చాలి


మాట్లాడుతున్న ఎంపీవో రవీంద్రప్రసాద్

చింతకాని, అక్టోబర్ 2: ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామాల్లోని ప్రజలందరికీ చేర్చాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులదేనని ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన జరిగిన గ్రామ సభలకు ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లెప్రగతి ద్వారా గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కార్యక్రమాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, రైతుబంధు సమితి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

PLOT FOR SALE



★ఖమ్మం, చిల్లకల్లు వంటి పట్టణాలకు చేరువలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వత్సవాయి మండల కేంద్రంలో గల మా వెంచర్‌లో 100 గజాల ఇండ్ల స్థలం కేవలం : 4,50,000/- మాత్రమే, సంప్ర : 9030644798
KMM

★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలలో. ఫోన్: 9154102338.
NT-310375

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.